


పాస్టర్ టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 21900

# శ్రమ మొదలయ్యింది

**టోనీ అలామో**

యేసు ఇట్లనెను, "పరలోకరాజ్యము, తన కుమారునికి (యేసు) పెండ్లి విందు చేసిన ఒక రాజును (తండ్రియైన దేవుడు) పోలియున్నది. ఆ పెండ్లి విందుకు పిలువబడిన వారిని రప్పించుటకు ఆయన తన దాసులను పంపినప్పుడు వారు రానొల్లకపోయిరి" (మత్తయి సువార్త 22:2-3).

"కాగా యేసు, 'ఇదిగో నా విందు సిద్ధపరచియున్నాను. ఎద్దులును క్రొవ్విన పశువులును వధింపబడినవి; అంతయు సిద్ధముగా ఉన్నది; పెండ్లివిందుకు రండని పిలువబడిన వారితో చెప్పుడి' అని వేరే దాసులను పంపెనుగాని వారు లక్ష్యము చేయక, ఒకడు తన పొలమునకును మరియొకడు తన వర్తకమునకును వెళ్లిరి. తక్కినవారు, ఆయన దాసులను పట్టుకొని అవమానపరచి చంపిరి" (మత్తయి సువార్త 22:4-6). నేటికీ క్రైస్తవ శిష్యులు అన్యులకు సాక్ష్యము చెప్తూ, నరకపు అగ్నిగుండం నుండి రక్షింపబడండనీ, దేవుని చేత అన్ని విధాలుగా ఆశీర్వదింపబడండని వారిని ఆహ్వానిస్తున్నారు కాని ఈ దుర్మార్గులలో అనేకమంది వారిని తృణీకరించటమే కాకుండా ఆహ్వానిస్తున్నవారిని హింసించి చంపుతున్నారనే దానికి యీ ఉపమానము సాదృశ్యంగా ఉంది.

"కాబట్టి రాజు కోపపడి, తన దండ్లను పంపి, ఆ నరహంతకులను సంహరించి, వారి పట్టణము తగలబెట్టించెను. (క్రొత్త నిబంధనలో యిది దేవుని ఉగ్రత!) అప్పుడాయన, 'పెండ్లి విందు సిద్ధముగా ఉన్నది గాని పిలువబడినవారు పాత్రులు కారు. గనుక రాజమార్గములో పోయి మీకు కనబడువారినందరిని పెండ్లి విందుకు పిలువుడి' అని తన దాసులతో చెప్పెను. (మనము యిలాగే చేస్తాము. సాతానుకిది ఎంత కోపం తెప్పిస్తుందంటే, అది మనల్ని కారాగారాలలో పెట్టిస్తుంది, మన పిల్లలను దొంగిలిస్తుంది, మనల్ని అపనిందలపాలు చేస్తుంది.) ఆ దాసులు రాజమార్గములకు పోయి చెడ్డవారినేమి, మంచివారినేమి తమకు కనబడిన వారినందరిని పోగుచేసిరి గనుక విందుకు వచ్చినవారితో ఆ పెండ్లిశాల నిండెను. (సువార్తను నిజముగా ప్రకటించే ప్రతి సంఘంలో కొంతమంది చెడ్డ వారుంటారని, యేసునకు ఆయన అనుచరులకు వ్యతిరేకంగా అబద్ధమాడటానికి వీరిని ఉపయోగించవచ్చని దుష్టునికీ, సాతానుచే నియంత్రించబడే ప్రభుత్వానికీ తెలుసు.)" (మత్తయి సువార్త 22:7-10).



పాస్టర్ టోనీ అలామో మరియు శ్రీ. టి.
("రాకీ III" మరియు "ది ఏ-టీమ్" లోని నటుడు)

"రాజు కూర్చున్నవారిని చూడ లోపలికి వచ్చి, అక్కడ పెండ్లి వస్త్రము ధరించుకొనని యొకని చూచి, 'స్నేహితుడా, పెండ్లి వస్త్రము లేక ఇక్కడికేలాగు వచ్చితివి?' అని అడిగెను. (ఇంకో విధంగా చెప్పాలంటే, నీవెందుకు రక్షింపబడలేదు, యేసుని రక్తములో ఎందుకు కడుగబడలేదు, పాప విముక్తుడివై తెల్లని వస్త్రాలను ఎందుకు ధరించలేదు?) వాడు మౌనియైయుండెను. అంతట రాజు, 'వీని కాళ్లు చేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును' అని పరిచారకులతో చెప్పెను" (మత్తయి సువార్త 22:11-13). రక్షింపబడని వారందరికి అనగా అర్హతలేనివారందరికి ఏమి జరగబోతుందో యీ ఉపమానము ముందుగానే చెప్తుంది.[1]

దేవుడు యూదులను తిరిగి వాళ్ల నేల (ఇశ్రాయేలు) మీదకి తెచ్చి, ఎన్నటికీ అక్కడే వారిని ఉంచుతానని చెప్పినప్పుడు, ఆయన అది చేసారు (యెహెజ్కేలు 37:21-28 లో ప్రవచించబడినట్లు మే 14, 1948 లో ఇశ్రాయేలునకు స్వతంత్రం వచ్చుట ద్వారా అది నెరవేరింది).[2]

(తరువాయి 2వ పేజీలో)

**1** మత్తయి సువార్త 8:11-12, 13:41-42, 49-50, 24:48-51, 25:1-13, 31-46, లూకా సువార్త 9:59-62, 14:16-33, యోహాను సువార్త 3:3-8, ప్రకటన గ్రంథము 16:15 **2** ద్వితియోపదేశకాండము 30:1-5, యెషయా 11:10-12, 27:12-13, 43:1-6, యిర్మీయా 23:7-8, 32:36-44, యెహెజ్కేలు 11:16-20, 20:40-44, 34:11-16, 36:16-38, 37:15-28, 39:23-29, హోషేయా 1:8-11, ఆమోసు 9:14-15, మీకా 4:6-8, జెఫన్యా 3:16-20, జెకర్యా 8:1-15

# శ్రమ మొదలయ్యింది

(1వ పేజీ నుండి)

దేవుడు యూదులలో ఎన్నుకోబడిన లక్షా నలువది నాలుగు వేలమందిని రక్షించి, చివరి దినాలలో బాప్తిస్మమిచ్చు యోహానులవలె వారు సువార్తను ప్రకటిస్తారని చెప్పెను (నేను కూడా ఆ సమూహంలో ఒకడిని). ఆయన అది చేస్తున్నారు! (ప్రకటన గ్రంథము 7:2–8, 14:1–5).

ఏక–ప్రపంచ ప్రభుత్వము, ఏక–ప్రపంచ మీడియా మరియు ఏక–ప్రపంచ సంఘం ఉంటుందని దేవుడు చెప్పారు. వాటికి వాటి శక్తి సాతాను నుండి యివ్వబడుతుంది.[3] అది దేవుడు చెప్పినట్లే (ప్రకటన గ్రంథము 13:1–7). సాతాను నోరు (మీడియా), సాతాను యొక్క ఏక–ప్రపంచ ప్రభుత్వము, కల్ట్ (వాటికన్), సాతానుతో కలిసి దేవునికి, క్రీస్తునకు, దేవుని వాక్యానికి, నిజ క్రైస్తవులకు వ్యతిరేకంగా యుద్ధము చేస్తుంది, మీ కళ్ల యెదుటే యిది జరగడాన్ని మీరు చూస్తారు అని దేవుడు చెప్పారు.[4] దేవదూషణలు, నిర్బంధాలు, అబద్ధ నిందారోపణలు మొదలగువాటితో జాబితా నిరంతరంగా కొనసాగుతుంది. అందుకనే తీర్పు దినము దగ్గరలో ఉందనీ, త్వరితముగా వస్తుందనీ మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సి ఉంది.[5] మీరు మీ పెండ్లి వస్త్రములు లేకుండా ఉండరని ఆశిస్తున్నాను.

జెకర్యా గ్రంథములోని యింకొక ప్రవచనము త్వరలో జరుగనున్నది: "నేను (దేవుడు) ఎప్పుడైతే శత్రువులు యూదాకు మరియు యెరూషలేమునకు ముట్టడి వేస్తారో అప్పుడు నేను యెరూషలేమును దాని చుట్టునున్న జనులకందరికి మత్తు పుట్టించు పాత్రగా చేయబోవుచున్నాను. ఆ దినమందు నేను యెరూషలేమును సమస్తమైన జనులకు బరువైన రాయిగా చేతును, దానిని ఎత్తి మోయువారందరూ ముక్కలై నశించిపోదురు, భూజనులందరును దానికి విరోధులై కూడుదురు" (జెకర్యా 12:2–3).

"ఇదే యెహోవా వాక్కు, 'ఆ దినమందు నేను గుఱ్ఱములన్నిటికిని (ప్రతి దేశము) బెదరును, వాటిని ఎక్కువారికి (ఆ దేశపు నాయకుడు) వెఱ్ఱిని (పిచ్చితనములు, పిచ్చివాళ్లు, కచ్చితంగా వెఱ్ఱితనముతో వాళ్లు నేడు ఉన్నట్లు) పుట్టింతును, యూదావారి మీద నా దృష్టియుంచి జనముల గుఱ్ఱములన్నిటికిని (ప్రతి దేశమునకు) అంధత్వము కలుగజేతును (వారు అంధులు)" (జెకర్యా 12:4).

"అప్పుడు యూదా అధికారులు, 'యెరూషలేము నివాసులు తమ దేవుడైన యెహోవాను నమ్ముకొనుటవలన మాకు బలము కలుగుచున్నది' అని తమ హృదయమందు చెప్పుకొందురు. ఆ దినమున నేను యూదా అధికారులను కట్టెల క్రింది నిప్పులుగాను పనల క్రింది దివిటీగాను చేతును, వారు నలుదిక్కులనున్న జనములనందరిని దహించుదురు. యెరూషలేమువారు ఇంకను తమ స్వస్థలమగు యెరూషలేములో నివసించుదురు. మరియు దావీదు ఇంటివారును యెరూషలేము నివాసులును, తమకు కలిగిన ఘనతను బట్టి యూదావారి మీద అతిశయపడకుండునట్లు యెహోవా యూదావారిని మొదట రక్షించును. ఆ కాలమున యెహోవా యెరూషలేము నివాసులకు సంరక్షకుడుగా నుండును; ఆ కాలమున వారిలో శక్తిహీనులు దావీదు (రాజు) వంటివారు గాను, దావీదు సంతతివారు దేవునివంటివారు గాను జనుల దృష్టికి యెహోవా దూతలవంటివారు గాను ఉందురు. ఆ కాలమున యెరూషలేము మీదికి వచ్చు అన్యజనులనందరిని నేను నశింపజేయ పూనుకొనెదను" (జెకర్యా 12:5–9).[6]

"మరియు యెహోవా తెగుళ్లు పుట్టించి యెరూషలేము మీద యుద్ధము చేసిన జనములనందరిని ఈలాగున మొత్తును; వారు నిలిచియున్న పాటుననే వారి దేహములు కుళ్లిపోవును, వారి కన్నులు కనుతొఱ్ఱలలో ఉండియే కుళ్లిపోవును వారి నాలుకలు నోళ్లలో ఉండియే కుళ్లిపోవును" (జెకర్యా 14:12).

పాతనిబంధనలో యేసుని మొదటి రాకను గురించి నెరవేరిన వందలాది ప్రవచనాల మీద నేను ఒక పుస్తకాన్ని వ్రాసాను. త్వరితంగా రాబోవుచున్న యేసుని రాకడ గురించి యింకెన్నో వ్రాయలని నాకుంది. రక్షింపబడని వారికి కూడా ఆయన త్వరలో వస్తున్నారని తెలుసు. దేవునితో

(తరువాయి 4వ పేజీలో)

**3** దానియేలు 2:28–45, 7:7–25, ప్రకటన గ్రంథము 13వ అధ్యాయం, 14:8–11, 17 మరియు 18వ అధ్యాయాలు **4** దానియేలు 2:40, 7:20–25, ప్రకటన గ్రంథము 12:9–17, 13:3–17, 17:11–15, 18:24, 19:1–2 **5** లూకా సువార్త 21:7–36, 1 పేతురు 4:7, 2 పేతురు 3:3–12, యూదా 1:3–21, ప్రకటన గ్రంథము 1:1–3, 22:10–12

**6** యెహెజ్కేలు 38–39 అధ్యాయాలు

## మలవి

(చిచెవా నుండి అనువదింపబడింది)

ప్రియమైన పాస్టర్ టోనీ అలామో,

మీకు యీ ఉత్తరాన్ని వ్రాస్తున్నందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. దేవుని సేవకుడైన టోనీ అలామో గారు ప్రపంచంలో చేస్తున్నదానంతటిని బట్టి దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాను. దేవుని పరిచారకుడైన టోనీ అలామో గారు వ్రాసిన వివిధ సాహిత్యాన్ని మేము పంచిపెట్టటం వలన ఇక్కడ నమిటాంబో, మలవిలో మినిస్ట్రీ చాలా పెరిగింది.

మలవిలోని టోనీ అలామో సంఘకాపరినైన నేను, బైబిలులోని మత్తయి సువార్త 28:19–20, మార్కు సువార్త 16:15–16 వచనాలు చెప్తున్నట్లు ప్రపంచం మొత్తానికి సువార్తను వ్యాపింపజేయడానికి మీరు పంపిస్తున్న దాన్నంతటిని బట్టి నేను కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

*The Messiah* (ది మెస్సీయా) అనే పుస్తక ప్రతులను బట్టి కూడా మీకు కృతజ్ఞతలు. మాతో కొత్తగా చేరిన వారందరూ వాటిని చదివి, వారిలోని అనేకమంది మాతో ఉండిపోతున్నారు. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

దేవుని సేవకుడు,
పాస్టర్ చార్లెస్ ఎంబ్లా

నమిటాంబో, మలవి

## ఫేస్ బుక్ నుండి

"The Secret of How to Defend Your Mind" (నీ మనసును ఎలా కాపాడుకోవాలో అనే దాని గురించిన రహస్యం) వర్తమానము గూర్చి కె.జి.జె. వ్రాసారు: "ఈ సుదీర్ఘమైన వ్యాసమంతటిని నేను చదివాను. చదవటానికి కొంత సమయం పట్టింది కాని, నేను ఏమి చదువుతున్నానో అని అప్పుడప్పుడు ఆగి ఆలోచించేవాడిని. ప్రతియొక్కరు దీనిని చదవాలనే నియమముండాలి! దీని మీద మీరు పెట్టిన సమయాన్ని బట్టి, శ్రమను బట్టి మీకు కృతజ్ఞతలు. యేసుక్రీస్తు మన ప్రభువును, రక్షకుడునైయున్నారు. ఆమెన్."

"Troubles?" (సమస్యలా?) అనే వ్యాసమంతటిని గురించి, బర్మింగ్ హామ్, అలబామా నుండి డి.డబ్ల్యూ వ్రాసింది: "ఎవ్వరూ దేవుని ఉగ్రతను గూర్చి వినాలనుకోరు కాని ఆయన ప్రేమ, ఆశీర్వాదముల గురించే వినాలనుకుంటారు. ప్రకటించటం కొనసాగించు సహోదరుడా".

## కాలిఫోర్నియా

ప్రియమైన పాస్టర్ అలామో,

మనం ప్రార్థిస్తున్న, మద్యం వలన కాలేయం బాగా దెబ్బతిని ఆసుపత్రిలో ఉన్న నా బంధువు ఛాడ్ నిన్న చనిపోయాడు. పదిరోజుల క్రితం అతన్ని పశ్చాత్తాపానికి, రక్షణకి నేను నడిపింపగలిగాను. నేను నా బంధువు (కజిన్)తో మాట్లాడకుండా ఉండటానికి మా ఆంటీ నన్నెంతో ఆటంకపరిచింది. ఎందుకంటే ఆమె దేవుని వాక్యాన్ని నమ్మదు. నా తల్లి నాకు ఫోన్ చేసి నా బంధువు కోమాలో ఉన్నాడని, చనిపోవడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పింది.

అతని గదిలో ఫోన్ లేదని, నేనతనితో మాట్లాడే మార్గమేలేదని మా ఆంటీ నాకు చెప్తూ వచ్చింది. (సెల్ ఫోన్లను అతని గదిలోకి అనుమతింపబడలేదు.) అప్పుడు నేను నేరుగా ఆసుపత్రికి ఫోన్ చేసినపుడు, వాళ్లు నాకు అతని గదిలోని ఫోనుకు అనుసందించారు. మా ఆంటీ ఎత్తింది. ఛాడ్ చెవికి ఫోనును పెట్టమని ఆమెను అడిగాను. మీరు సంఘానికి నేర్పినట్లు, అతడు నా స్వరం వింటాడని నాకు తెలుసు, మీరు మాకు శిక్షణనిచ్చినట్లు, ఛాడ్ చేతిని పట్టుకోమని మా ఆంటీకి చెప్పాను. అతడు నా స్వరాన్ని వినగలిగినట్లైతే మా ఆంటీ చేతిని నొక్కమని నేను అడుగుతానని చెప్పాను.

నేనతనితో మాట్లాడటం మొదలుపెట్టాను. వెంటనే, మా ఆంటీ ఆనందముతో, “అతను నా చేతిని నొక్కుతున్నాడు!” అని చెప్పింది. యేసు రక్తము అతని గురించి కార్చబడిందని, రక్షణ ప్రణాళికని, పరలోకాన్ని గురించి అతనికి సాక్ష్యమివ్వటం మొదలుపెట్టాను. అతను మాట్లాడలేదు గనుక పాపి యొక్క ప్రార్థనను అతని హృదయంలో చెప్పుకోమని చెప్పాను. అతను ప్రార్థనను నా వెనుక చెప్తున్నపుడు, అతడు మాట్లాడటానికి ప్రయత్నించడం, మూలగడం నాకు వినిపించింది. నేను అతనితో ప్రార్థన చేస్తున్నపుడు పరిశుద్ధాత్మ బలంగా ఉండటాన్ని నేను అనుభవించగలిగాను. అతనిప్పుడు యేసుతో ఉన్నందుకు నేనెంతో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. దేవుని వాగ్దానాల బట్టి దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. అయ్యా, మీ నిమిత్తం మీ పరిచర్య నిమిత్తం నేనెంతో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మీ బోధన ద్వారానే ప్రజలకు ధైర్యంగా ఎలా సాక్ష్యం చెప్పగలమో నేను నేర్చుకున్నాను. నేను మిమ్మల్నెంతో ప్రేమిస్తున్నాను. ఒక నిజ క్రైస్తవునిగా మీ ఉపదేశాలను బట్టి మీ అద్భుతమైన సాక్ష్యము బట్టి మీకు వందనాలు. మీ పరిచర్యలో భాగంగా ఉన్నందుకు నేనెంతో గర్వపడుతున్నాను. దేవునికి స్తుతులు.

సుజెట్
సాంటా క్లారిటా, కాలిఫోర్నియా

## ఆర్కెన్సా

ప్రియమైన గురువర్యులు,

దీనిని మీతో పంచుకోవాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే నేను ప్రార్థిస్తున్నాను. మా సంఘానికి వచ్చిన బిడ్డలలో శ్రమల ద్వారా వెనక్కి జారిన వారి కోసం నేను ఉపవాసముండి ప్రార్థిస్తున్నాను. అలాగే ప్రపంచం మొత్తంలో ఉన్న బిడ్డలందరి కోసం కూడా, ఎందుకంటే వారి గురించి నా హృదయం చాలా బరువుగా ఉంటుంది. ఎందుకంటే వాళ్లు సత్యాన్ని ఎఱుగని వారు. నేను నా కుమారుడైన యోనాతానుతో అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ వైపు ఉన్నపుడు మేము అనేక కళాశాలలో మీ సువార్త సాహిత్యాన్ని పంచిపెట్టే వాళ్లం. ఈ చిన్న బిడ్డలు (వాళ్లని చిన్న బిడ్డలని పిలుస్తాను, ఎందుకంటే నా వయసు 60 సంవత్సరాలు. కాని వాళ్లు నిజంగా యవ్వన స్త్రీ పురుషులు) మా తరంలోని (60 లలో) మమ్మల్ని జ్ఞప్తికి తెచ్చింది. ఆ కాలంలో మాలోని అనేకులు దేశదిమ్మరులుగా (hippies) ఉండేవారు. మాకు లాగే నేటి యవ్వనస్తులు కూడా తప్పిపోయి, సతమతమవుతూ వారి జీవిత ఉద్దేశం కొరకు అన్వేషిస్తున్నారు. వాళ్లు కంప్యూటర్ యుగంలో పుట్టారు. వాళ్ల తప్పిపోయే తీరు, అన్వేషణా తీరు వేరుగా ఉంటుంది. అంతే తేడా.

సూసన్ అలామో తన వర్తమానంలో, ఈ అంత్యకాలపు దినాల్లో క్రైస్తవులు సువార్తను ప్రకటించడాన్ని “యోవేలు సైన్యంగా (బైబిల్లో యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన ప్రకారం)” పిలవటం నాకు గుర్తుకు వచ్చింది. యోవేలు సైన్యాన్ని చంపేయటానికి వియత్నాం యుద్ధం సాతాను యొక్క కుటిలత్వమని ఆమె అంది. నేనిప్పుడు ప్రార్థిస్తూ ఆలోచిస్తున్నదేమిటంటే దేవుడు మిమ్మల్ని, సూసన్ గారిని దేవుని కోసం గొప్పదైన పరిచర్య నిమిత్తం పిలిచియుంటారు. ప్రపంచంలో సువార్త పరిచర్య ఎలా జరిగిందంటే, సువార్త వ్యాపించిన కొలదీ ప్రపంచం అలాగే లేదని నా నమ్మకం. ఏదో రకంగా అనేకమంది సువార్తను విన్నారని, నిర్ణయాలు జరిగాయని, నేడు ఆ నిర్ణయాల ప్రభావాన్నే మనం అనుభవిస్తున్నామని నా నమ్మకం. అప్పుడు తృణీకరించినవారు తమ దారిన వెళ్లారు. ఈ దేవుడు లేని ఇళ్లల్లో పిల్లలు పుట్టారు, తర్వాత ఆ పిల్లలు పెద్ద వాళ్లయ్యారు, పిల్లలను కన్నారు. ఆ తరాన్నే నేడు మనం చూస్తున్నాము. వీళ్ల జీవితాల్లో వాస్తవికతంటే ఏమిటో, దేవుడెవరో, వాళ్లిక్కడ ఎందుకున్నారో, వాళ్లు పుట్టిన ఈ గ్రహముపైనున్న భయంకరమైన గందరగోళానికి ఏమి జరుగుతుందో అనే విషయాలేవి వీళ్లకు అర్థం కావు. మీరు బంధీగృహంలో ఉండాలని ప్రభుత్వములోని దుష్టులు కోరుకోవటానికి ఇదే నిజమైన కారణం: యేసుక్రీస్తు త్వరగా తిరిగి వస్తున్నారనే సత్యాన్ని మీరు చెప్పకుండా ఉండటానికే చేసిన ప్రయత్నం.

చివరిగా, నేను ప్రార్థనలో ఆలోచిస్తున్నపుడు నాకొక ఆలోచన వచ్చింది, ఒకవేళ ప్రభువు ఆలస్యం చేస్తే? ఆ నశించిన మనుషులు పిల్లల్ని కంటూ ఉంటుంటే ఏమవుతుందో ఊహించుకోగలమా? దేవునిరహితమైన, స్వప్రయోజనాన్ని చూసుకునే, తన కోసమే వెతుక్కునే ఈ అమెరికా ప్రజలందరు, వాళ్ల దేవుని-రహిత జీవితాలను జీవించటానికి ఏదన్నా చేస్తారు. అపవాది సంబంధ ఏక-ప్రపంచ ప్రభుత్వము (మృగము) మరియు సంఘము (ప్రకటన గ్రంథములో చెప్పబడిన వేశ్య అయిన వాటికన్) పాలనలో వీళ్లు చీల్చివేయబడటానికి సిద్ధంగా ఉన్నారు. “మృగము యొక్క గుర్తు” కోసం రంగస్థలం సిద్ధమయ్యింది.

పరలోకం నుండి భూమ్మీదకు మీరు తీసుకొచ్చిన వెలుగు కోసం, మీరు మా పాస్టర్ అయినందుకు మీకు కృతజ్ఞతలు. మీరు ప్రకటించే సువార్త కోసం మేము జీవించటానికి, చనిపోవటానికి చాలా గర్వంగా ఉంది. పాస్టర్ టోనీ, మీరంటే మాకు ప్రేమ. దేవుడు యిప్పుడే మిమ్మల్ని విడిపించాలని, ఆపకుండా మిమ్మల్ని ఆశీర్వాదములతో కుమ్మరించాలని ప్రార్థిస్తున్నాము. యేసు నామంలో. ఆమెన్.

సహోదరి షెల్లీ ఫోర్ట్ స్మిత్, ఆర్కెన్సా



ఆన్ లైన్ లో అలామో మినిస్ట్రీస్
www.alamoministries.com

https://twitter.com/tonyalamominist
https://www.youtube.com/user/PastorTonyAlamo
https://www.facebook.com/pages/TONY-ALAMO-Christian-Ministries/729439147079523?fref=ts

# శ్రమ మొదలయ్యింది

(2వ పేజీ నుండి)

సరిచేసుకోండి! ఈ ప్రార్థన చెప్పటంతో మొదలుపెట్టండి:

**నా ప్రభువా నా దేవా, పాపినైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[7] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[8] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[9] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[10] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[11] ప్రభువైన యేసూ, నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[12] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగివేయుము.[13] ప్రభువైన యేసూ, మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[14] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[15] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[16] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[17]**

---

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[18] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి మీ లాభం గురించి, యితరుల లాభం గురించి అది ఏమి చెప్తుందో అది చేయండి.[19]

తండ్రియైన దేవుడు మరియు యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా యిప్పుడు మీలో నివశిస్తారు. మీలోని దేవుని యొక్క దైవిక స్వభావపు అధిక భాగాన్ని మీరు పొందుకునే మార్గం ఒకటుంది. దేవుని యొక్క దైవిక స్వభావం మీలో ఎంత ఎక్కువగా నివశిస్తే, రక్షణ నుండి లక్షలాదిమంది క్రైస్తవులను సులువుగా తొలగింపజేసిన శోధనలకు వ్యతిరేకంగా మీరంత ఎక్కువగా నిలబడగలరు. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము కోసం ప్రార్థించండి. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము ఎలా పొందుకోవాలో, దేవుని పరిశుద్ధ స్వభావాన్ని ఎక్కువగా పొందుకోవటానికి గూర్చిన ఉపదేశాల కోసం మా సాహిత్యాన్ని అడగండి లేదా కాల్ చేయండి. ఎందుకంటే పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీయులకు 12:14).

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవు కూడా టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకోండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదియవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8-12).

---

**7** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10-12, 23 **8** మత్తయి సువార్త 26:63-64, 27:54, లూకా సువార్త 1:30-33, యోహాను సువార్త 9:35-37, రోమీయులకు 1:3-4 **9** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **10** కీర్తనలు 16:9-10, మత్తయి సువార్త 28:5-7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17-18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3-7 **11** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25-36, హెబ్రీయులకు 10:12-13 **12** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **13** ఎఫెసీయులకు 2:13-22, హెబ్రీయులకు 9:22, 13:12, 20-21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **14** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలొస్సయులకు 1:14 **15** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37-40, రోమీయులకు 10:13 **16** హెబ్రీయులకు 11:6 **17** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **18** మత్తయి సువార్త 28:18-20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3-5 **19** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతి 2:15, 3:14-17, యాకోబు 1:22-25, ప్రకటన గ్రంథము 3:18

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • info@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో ఉన్న హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 లకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టర్ అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపొ. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ ను పొందుపర్చండి:**

© Copyright August 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered August 2015

TELUGU—VOLUME 21900—*THE TRIBULATION HAS BEGUN*